తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, డిసెంబర్ 27, 2025 | సంపుటి-2 సంచిక-13 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily

## అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావును ఓడిస్తా

- సిద్దిపేట బరిలో నేనే పోటీ చేస్తా
- గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులివ్వక.. కాంగ్రెస్ ప్రభుత్వంపై భారం మోపింది
- కాంగ్రెస్‌లో చేరిన నందగోకుల్, తిప్పనగుళ్ల సర్పంచులు
- సర్పంచ్ ల సన్మాన సభలో మైనంపల్లి హనుమంతరావు

8



## ప్రజల నాయకుడు ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి

- బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మానం
- మండలంలోని గ్రామల్లో సీసీరోడ్ల, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన
- ఎమ్మెల్యే సునీత రెడ్డి

5



# చలి పంజా..

- గజగజ వణుకుతున్న జనాలు
- ఉమ్మడి జిల్లాలో తగ్గిన ఉష్ణోగ్రతలు
- మంచు దుప్పట్లో పల్లెలు
- 10 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత
- పగలు ఎండ.. పొద్దుగూకితే చలి
- నాలుగు రోజులు మరింతగా..
- బయటకు వెళ్లాలంటే జనం వణుకు
- వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు



ఉమ్మడి జిల్లాలో చలి పంజా విసురుతోంది. మూడు, నాలుగు రోజులుగా పలు మండలాల్లో తీవ్రత పెరుగుతూ వచ్చింది. పలు మండలాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు మండలాల్లోని ప్రజలు చలికి వణికి పోతున్నారు. చలికాలం ప్రారంభం నుంచి మొదలి నేటి వరకు చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు.. జిల్లాలోని చాలా మండలాల్లో 13 నుంచి 15 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. మధ్యాహ్నం వేళల్లో కాస్త ఎండతాకినప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో మరీ పెరిగిపోయింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ చాలా వరకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.. వచ్చే మరో నాలుగు రోజుపాటు తీవ్రత ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖాధికారులు ప్రకటించడంతో జనం జంకుతున్నారు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితులు ఉంటే.. రాబోయే రోజుల్లో వణికిపోవాల్సి వస్తుందోనని భయపడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో చాలా మండలాల్లో చలి తీవ్రంగా సింగిల్ డిజిట్‌గా ఉంటోంది. -ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్

2

## బొల్లారంలో ఖేలో ఇండియా స్టేడియం

- రూ.30 కోట్లతో ఇండోర్ స్టేడియం, సింథటిక్ ట్రాక్
- ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణం
- రూ.20 కోట్లతో పాటి వివేకానంద స్వామి స్టేడియం అభివృద్ధి
- పటాన్ చెరు మైత్రి మైదానం వేదికగా ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ అకాడమీ
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

7





## చిన్నకోడూర్ రైల్వే స్టేషన్ పనులు ప్రారంభించాలి

- రైల్వే లైన్ పనుల్లో కాలువల్లో కూడుకపోయిన మట్టిని వెంటనే తొలగించాలి
- కాలువల మీద జరుగుతున్న రైల్వే బ్రిడ్జ్ పనులు వెంటనే పూర్తి చేయాలి
- రైల్వే లైన్, కాలువ పనుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి
- రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారుల సమన్వయం తో పని చేయాలి..
- చిన్నకోడూరు లో నిర్మించే రైల్వే స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన హరీష్ రావు
- చిన్నకోడూరు మండలం లో రైల్వే లైన్, సాగు నీటి కాలువల పనులను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

2

# యాసంగికి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఇర్కోడ్, చందలా పూర్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి
- శాశ్వత పంట కాలువలకు అవసరమగు నిధులు కేటాయించాలి
- కాలువల పనులు చెపట్టాలని కలెక్టర్ ను ఫోన్ లో కోరిన హరీష్ రావు
- కాలువల్లో పేరుక పోయిన తుంగా, చెత్తను పూడిక తీయాలి
- ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్దిపేట, సిరి న్యూస్:** వచ్చే యాసంగి కి రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంట పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇరిగేషన్ అధికారులను కోరారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఇరిగేషన్ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు గత యాసంగి లో ప్రభుత్వం సరైన ప్రణాలిక లేక రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించడం లో ఇబ్బందులు పడ్డారని.. నా స్వంత డబ్బులు ఇచ్చి తాత్కాలిక కాలువ లు తీసి నీరు అందించే పరిస్థితి వచ్చిందని.. అది దృష్టిలో పెట్టుకొని వచ్చే యాసంగి వరకు శాశ్వత కాలువలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల న్నారు.. అవసరమగు భూ సేకరణ చెపట్టాలని భూ సే కరణ కాలువ ల నిర్మాణానికి కావాల్సిన నిధులు ఇవ్వాలని ఫోన్ లో కలెక్టర్ ని కోరారు.. యాసంగి రైతు లకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇర్కోడ్, చందలపూర్ లో నిర్మించే లిఫ్ట్ పనులు వేగవంతం కావాలని కోరారు.. అదేవిదంగా నియోజ కవర్గం లో పెండింగ్ లో ఉన్న చెక్ డ్యామ్ పనులు త్వరిత గతిన చేపట్టాలని చెప్పారు.. అదేవిదంగా కాలువల్లో పెరుక పోయిన తుంగా, చెత్త చెదారం పూడిక తీయాంచాలని అధికారులతో చెప్పారు. నియోజకవర్గం లో పలు పెండింగ్ పనులు వేంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈఈ గోపాల్ కృష్ణ, ఈఈ శంకర్, డిఈ చంద్ర శేఖర్,శిరీష, వినయ్, ఆంజనేయులు, విద్యా సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# అభివృద్ధి.. ప్రజా సేవే లక్ష్యంగా పని చేయాలి

- సర్పంచ్, ఉపసర్పంచ్ ల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలి
- సిద్దిపేట అర్బన్ మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవం
- ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగ నరేష్ ఏకగ్రీవం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- ఉప సర్పంచ్ ల ఫోరం కు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మాజీ మంత్రి







**సిద్దిపేట, సిరి న్యూస్:** సిద్దిపేట అర్బన్ మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నిక అయింది.. ఈ సందర్భంగా నూతన ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షున్ని కార్యవర్గాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అభినందించారు.. గ్రామ అభివృద్ధి.. ప్రజా సేవ లక్ష్యం గా నూతన ఉప సర్పంచ్ లు సర్పంచ్ లు ఒకరికి ఒకరు తోడై గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని చెప్పారు.. గత ప్రభుత్వం లో ఎల్లుపల్లి, మిట్టపల్లి గ్రామాలు అవార్డు లు సాధించి ఆదర్శం గా నిలిచా యని చెప్పారు. అవిధంగా అన్ని గ్రామాలు ఆదర్శం గా నిలపాలన్నారు... ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కరించారు.. అధ్యక్షునిగ గందే నరేష్ (బక్రి చెప్యాల ), ఉపాధ్యక్షలు గా సృజన సంపత్ యాదవ్ (పొన్నాల ) ప్రధాన కార్యదర్శి గా నరేందర్ ( తడకపల్లి ), కోశాధికారి గా సంతోష్ (ఎన్సన్ పల్లి ) సలహాదారుడు వాణి కిరణ్ ( మిట్టపల్లి ) ఐరిని నర్సిములు, కార్యవర్గ సభ్యులు గా శ్రీలత రఘు (నాంచారు పల్లి) కిరణ్ గౌడ్ (బూరుగుపల్లి ), ఆంజనే యులు (పాండవ పురం )బాలయ్య ( వెల్కటూర్) రమేష్ (కృష్ణసాగర్ ) ఉన్నారు



# చలి పంజా..

- గజగజ వణుకుతున్న జనాలు
- ఉమ్మడి జిల్లాలో తగ్గిన ఉష్ణోగ్రతలు
- మంచు దుప్పట్లో పల్లెలు
- 10 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత
- పగలు ఎండ.. పొద్దుగూకితే చలి
- నాలుగు రోజులు మరింతగా..
- బయటకు వెళ్లాలంటే జనం వణుకు
- వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు

ఉమ్మడి జిల్లాలో చలి పంజా విసురుతోంది. మూడు, నాలుగు రోజులుగా పలు మండలాల్లో తీవ్రత పెరుగుతూ వచ్చింది. పలు మండలాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు మండలాల్లోని ప్రజలు చలికి వణికిపోతున్నారు. చలికాలం ప్రారంభం నుంచి మొదలి నేటి వరకు చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు.. జిల్లాలోని చాలా మండలాల్లో 13 నుంచి 15 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. మధ్యాహ్నం వేళల్లో కాస్త ఎండతాకినప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో మరీ పెరిగిపోయింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ చాలా వరకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.. వచ్చే మరో నాలుగు రోజుపాటు తీవ్రత ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖాధికారులు ప్రకటించడంతో జనం జంకుతున్నారు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితులు ఉంటే.. రాబోయే రోజుల్లో వణికిపోవాల్సి వస్తుందోనని భయపడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో చాలా మండలాల్లో చలి తీవ్రంగా సింగిల్ డిజిట్‌గా ఉంటోంది.

**ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్ :** చలి పంజా విసురుతున్నది. జనాల్ని గజగజ వణికిస్తున్నది. వాతావరణం మార్పు కారణంగా రోజురోజుకూ చలి తీవ్రత బాగా పెరిగిపోతున్నది. తెల్లవారుజాము నుంచే మంచు దుప్పటి కప్పేసి.. పగలంతా చలిగాలులతో జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పగలు రాత్రులు తేడా లేకుండా గత రెండు వారాల నుంచి అదేస్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 నుంచి 12 డిగ్రీలకు మించకుండా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బయటకు వెళ్లాలంటే జనం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక చంటి పిల్లలు అయితే చలిగాలులకు తట్టుకోలేక జలుబులతో ఆసుపత్రి పాలవుతున్నారు. వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. చలిమంట లేకుండా తట్టుకోలేకపోతున్నారు. దగ్గు, జలుబు జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.



## రోజంతా చలి..

రాత్రీపగలు తేడా లేకుండా రోజంతా చలి తీవ్రత అదే స్థాయిలో ఉండటంతో జనం బయటకు రాలేకపోతున్నారు. ఉదయం వాకింగ్ చేసే వాళ్లు కూడా చలి ప్రభావానికి ఇంటికే పరిమితమవుతున్నారు. చిరు వ్యాపారులు ఉదయం 11 గంటల వరకు ఇంటివద్దనే ఉంటున్నారు. కూరగాయల మార్కెట్‌కు సైతం జనం రాకపోవడంతో వ్యాపారులు చలికి తట్టుకోలేక ఇంటిముఖం పడుతున్నారు. పగలు, రాత్రులు అవే ఉష్ణోగ్రతలు ఉండటంతో పట్టపగలు నుంచి రాత్రి వరకు రగ్గులు, స్వెట్టర్లు వేసుకుని గడిపేస్తున్నారు. 10 నుంచి 12 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చల్లని నీరు తాగలేక వేడినీరు తాగినా జలుబు మాత్రం జనాన్ని వదలడం లేదు.



## జాగ్రత్తలు తీసుకోవాలి

చలి తీవ్రత బాగా ఉంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి వాతావరణంలో పిల్లలను బయటకు పంపించడం మంచిది కాదు. వృద్ధులు కూడా బయటకు వెళ్లరాదు. తప్పనిసరిగా మాస్క్‌లు ధరించుకోవాలి. స్వెట్టర్లు వెచ్చని దుస్తులు వేసుకోవాలి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాచి చల్లార్చిన నీరు తాగాలి ముఖ్యంగా చిన్నపిల్లలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబు చేస్తే చాలారోజుల వరకు తగ్గదు. మొబలైజర్ పెట్టే పరిస్థితి రాకుండా చూసుకోండి. ఇమ్యూనిటీ తక్కువగా ఉంటుంది. పరిస్థితి సీరియస్ అవుతుంది. వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి.



# చిన్నకోడూర్ రైల్వే స్టేషన్ పనులు ప్రారంభించాలి





- రైల్వే లైన్ పనుల్లో కాలువల్లో కూడుకపోయిన మట్టిని వెంటనే తొలగించాలి
- కాలువల మీద జరుగుతున్న రైల్వే బ్రిడ్జ్ పనులు వేంటనే పూర్తి చేయాలి
- రైల్వే లైన్, కాలువ పనుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి
- రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారుల సమన్వయం తో పని చేయాలి..
- చిన్నకోడూరు లో నిర్మించే రైల్వే స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన హరీష్ రావు
- చిన్నకోడూరు మండలం లో రైల్వే లైన్, సాగు నీటి కాలువల పనులను క్షేత్ర స్థాయిలో తిరిగి పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, సిరి న్యూస్:** రైల్వే లైన్ లో భాగంగా జరుగుతున్న పనుల నేపథ్యంలో సాగు నీటి కాలువ ల్లో మట్టి కూడుకపోయిందని వేంటనే తొలగించాలని రైల్వే అధికారులను హరీష్ రావు ఆదేశించారు.. రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలసి చిన్నకొడూర్ మండలం లోని రైల్వే లైన్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.. చిన్నకోడూరు మండల కేంద్రం లో రైల్వే స్టేషన్ మంజూరు అయిందని స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్ పనులు వేంటనే ప్రారంభించాలని చెప్పారు. పలు సూచనలు చేసారు. అదేవిదంగా అధికారుల తో కలసి చిన్నకోడూరు, మాచపూర్, గంగపూర్ విఠలాపూర్ వరకు జరుగుతున్న రైల్వే పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. రైల్వే పనుల్లో భాగంగా రైల్వే లైన్ పక్కన ఉన్న సాగు నీటి కాలువల్లో మట్టి కూడుపక పోయిందని.. వచ్చే యాసంగి లోపు మట్టిని తొలగించాలని అధికారులను కోరారు. .రైల్వే లైన్ క్రాస్ అయ్యే క్రమం లో కాలువల మీద రైల్వే బ్రిడ్జ్ లు పురోగతి లో ఉన్నాయి. అ పనులు యాసంగి లోపు పూర్తి చేయాలని రైల్వే అధికారుల ను కోరారు.. వచ్చే యాసంగి లోపు రైతు లకు ఇబ్బం దులు కలగకుండా రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయం తో పని చేయాలని చెప్పారు.









# ప్రజల నాయకుడు ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి



- బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మానం
- మండలంలోని గ్రామల్లో సీసీరోడ్ల, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన
- ఎమ్మెల్యే సునీత రెడ్డి

**హత్నూర, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** తన జీవితం ప్రజలకే అంకితమని బి ఆర్ ఎస్ నాయకుడు ఉమ్మన్నగారి గారి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు. హత్నూర మండలం మంగాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మన గారి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సందడి వాతావరణం ఘనంగా జరిగింది. తనకు జన్మదిన శుభాకాంక్షలు వేడుకలు తెలిపిన అభిమానులకి , బి ఆర్ ఎస్ కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి కొత్తగా ఎన్నిక బి ఆర్ ఎస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు కార్యకర్తల సమాక్షంలో ఘనంగా సన్మానించారు.మండలం లోనీ గ్రామాలలో ఎస్సీ నిధుల కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టరాజ్యంగా నడిపిస్తుందని, ప్రజలకు హామీ ఇవ్వడం హామీలను నెరవేర్చకుండా గ్రామాల్లో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ప్రజా లను భయ భ్రాంతులకు గురిచేసి పెన్షన్లు ఇవ్వమని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వమని,ఇచ్చిన ఇందిరమ్మ బిల్లు ఇప్పియ్యమని ఇలా భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కెసిఆర్ గారికి తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది ఏమీ లేదు అని, ఒక ముఖ్యమంత్రి మాట్లాడే పద్ధతిలో మాట్లాడకుండా ఆ స్థాయిని దిగజారిస్తున్నాడు. వృద్ధులకు 4వేల పెన్షన్ ఇవ్వమంటే , కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పొలం బంగారం ఇస్తాం అని అన్నారు . ఇవన్నీ నిలదీసి అడుగుతే వారిపై కేసులు పెడతాం జైలుకు పంపిస్తాం అని బెదిరిస్తున్నారు. ఇలా దిగజారి రాజకీయం చేస్తున్నారు. ఇప్పటికైనా కొత్త వర్గం వచ్చింది పాత సర్పంచులు బాగా పనులు చేసినారు వాళ్లకు రెండు సంవత్సరాలు అయినా బిల్లులు రాలేదు, పంచాయాతి సెక్రటరీలు జీతాలు రాక అప్పుల పాలైనారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి 4 నెలల నుంచి జీతాలు లేవు, అవి అన్ని రిలీజ్ చేసి కొత్త పాలకవర్గానికి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి కృషి చేయడం కోసం అడగటం తప్పు ఏముంది అని అడిగారు. రెండు సంవత్సరాల నుండి కనీసం ఒక నయా పైసా గ్రామానికి రిలీజ్ చేయలేదు. గ్రామాల్లో పరిశుభ్రత గురించి ఎప్పుడైనా మాట్లాడినా ఏదైనా చర్యలు చేపట్టిందా పూర్తిగా గ్రామ అభివృద్ధిని పట్టుపరిచే విధంగా కార్యక్రమాలు ఒక లైటు బుగ్గ,పోతే వేసే టోలు దిక్కులేనీ పరిస్థితిలో , మురికి కాలువలు శుభ్రం చేసేవాళ్లు దిక్కు లేక చూసారు. హత్నూర, చిలప్ చేడ్, కొల్చారం మండలాలకు సింగూర్ నీళ్లు వస్తుంది.ప్రజలకు సాగురు, రైతులకు పంటపొలాలకు ఉపయోగ పాడే నీరు రిపేరు ఉందని సరిగ్గా అందించలేకపోతున్నారు. యూరియా యాప్ చెప్పడం జరిగింది. రైతులు వ్యవ



సాయాన్ని మట్టిని నమ్ముకొన్న రైతులను ఈ యాప్ గురించి ఏమీ తెలుస్తుంది. అడుగుతా ఉన్నా పూర్తిగా వ్యవసాయాన్ని లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను రైతుల పక్షాన బి ఆర్ ఎస్ కొట్లాడుతూనే ఉంటుంది. యూరియా యాప్ ల ప్రకారం ఇస్తే రైతుల పక్షాన పోరాటం చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ రావ్,రామచంద్ర రెడ్డి, రమేష్ నాయక్, మెదక్ జిల్లా కో ఆప్షన్ మాజీ మన్సూర్ అలీ,శివంపేట రమణ గౌడ్, చంద్ర గౌడ్, అశోక్ గౌడ్,మాజీ ఎం పీ పి వావిలాల నర్సింలు, దేవులపల్లి వీరేశం, అర్జున్,నవీన్ రావ్,సురేష్ గౌడ్,శేఖర్ గౌడ్,పండుగ రవి, సాజిద్ అలీ, అజ్మత్ అలీ ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్ గ్రామాభివృద్ధి లక్ష్యం

- మంచినీటి సమస్య కోసం 4 బోర్లు
- పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి



**చౌటాకూర్ డిసెంబర్ 26 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం చౌటకుర్ మండల్ , చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుంచి గ్రామాభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమే నా లక్ష్యమని గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి అన్నారు ఆయన అన్నారు. డిసెంబర్ 24వ తేదీన గ్రామంలో మంచినీటి సమస్య తీర్చడం కోసం తన సొంత నిధులతో 6 బోర్లు వేయించడం జరిగింది. అంతేకాకుండా గ్రామంలో డ్రైనేజీ, మురికి కాలువలు శుభ్రం చేయడం కోసం 20 మంది కూలీలను పెట్టి గ్రామంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయడం నిమగ్నమయ్యారు. గ్రామంలో ఉదయం లేవగానే గ్రామ ప్రజలతో ఎక్కడ, ఎక్కడ, సమస్యలు ఉన్నాయో అక్కడ కాలినడకన తిరుగుతూ తక్షణమే సమస్యలను పరిష్కరించే విధంగా డ్రైనేజీ మురికి కాలువలు గాని వర్షం పడితే నీళ్లు నిలువ ఉండే స్థలాన్ని గుర్తిస్తూ వాటిని వెంటనే సమస్య లేకుండా తీర్చిదిద్దాల్సిన అవసరం మానపై ఎంతో ఉన్నదని గ్రామ ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని పనులు చేస్తున్న విధానాలను బట్టి గ్రామ ప్రజలు మనకు అన్ని విధాల వాళ్ళ సహాయ సహకారాలతో మనం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి లోటు బాట్లు లేకుండా పూర్తిగా గ్రామ ప్రజలకు మనం అంకితభావంతో పనిచేస్తూ మరి ఇంకెన్నో కార్యక్రమాలు మనం చేయవలసిన బాధ్యత మనపై ఉంచిన



నమ్మకాన్ని తప్పకుండా అమలు చేసే బాధ్యత మనపై ఉన్నదని ఆయన వెంబడి ఉన్న కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఆయన వెంట ఉన్నారు.










## గణేష్ గడ్డ దేవాలయం

# అభివృద్ధికి కృషి

- ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు
- సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- రూ.1.50వేల విరాళం అందించిన మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారుల తో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కోసమే సీపీఐ పోరాటాలు



**సదాశివపేట, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** 1925లో ఎంఎన్రాయ్ అబ్బనీ ముక్క ర్జీ, ఎస్ ఏ డాంగే, మొహమ్మద్ అలీ, ముజాఫర్ అహ్మద్, బి టి రాయ్ లు స్థాపిత మైన భారత కమ్యూనిస్టు పార్టీ భారత రాజకీయ చరిత్రలో ఒక కీలకమైన స్థంభమని బ్రిటిష్ పాలనలో పేదలు, కార్మికులు, రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు ఎదురుగా నిలిచిన పార్టీగా సిపిఐ ఆవిర్భవించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం సదాశివపేటలో సిపిఐ పార్టీ వందేళ్ల సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు సిపిఐ పార్టీ జెండాను నాయకులతో కలిసి ఎగురావేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక ఉద్యమాలు, రైతు సంఘాలు, ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ ప్రజల్లో చైతన్యం నింపిందన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా భూమి సంస్కరణలు, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం సిపిఐ నిరంతరం పోరాడిందన్నారు. జైళ్లను, నిషేధాలను ఎదుర్కొన్నా పార్టీ వెనుకడుగు వేయలేదు. ప్రజా నాట్య మండలి వంటి సాంస్కృతిక ఉద్యమాల ద్వారా ప్రజల కళను ఆయుధంగా మార్చిందని చెప్పారు. వందేళ్లు పూర్తి చేసిన సిపిఐ, సమానత్వం, న్యాయం, సెక్యులరిజం లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ఎర్రజెండా కింద సాగిన ఈ శతాబ్దపు పోరాటం భవిష్యత్తుకూ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రహమాన్, కార్యదర్శి వెంకట రాజ్యం, పాడి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, నాయకులు సాధిక్ అలీ, ముస్తఫా, లడ్డు లక్ష్మి, జ్యోతి, వెంకట్ గౌడ్, శివ లీలా, పూలమ్మ, యాదమ్మ, బిపాషా, దేవి, వినోద, నిర్మల, సఫియా, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండగ సంబరాలు

**అందోల్ డిసెంబర్ 26 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చర్చి ఆవరణలో నిర్వహించిన కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా గొల్ల నాగోల్ల విజయలక్ష్మి హాజరయ్యారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా భావించారు. క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడు, ఆయన అందరి ఆరాధనలు అందే విధంగా సాటి మనుషుల ప్రేమ, కరుణ, దయ, సాహసం, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశం అని ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలలో సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి చర్చిలో ఉన్న క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి, నాయకులు, వెంకట్, గ్రామస్తులు, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.







# బొల్లారంలో ఖేలో ఇండియా స్టేడియం

- రూ.30 కోట్లతో ఇండోర్ స్టేడియం, సింథటిక్ ట్రాక్
- ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణం
- రూ.20 కోట్లతో పాటి వివేకా నంద స్వామి స్టేడియం అభివృద్ధి
- పటాన్ చెరు మైత్రి మైదానం వేదికగా ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ అకాడమీ
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం డివిజన్ పరిధి లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం తో పాటు క్రీడాకారులకు మెరుగైన వసతు లతో కూడిన స్టేడియం అందించాలన్న సమున్నత లక్ష్యంతో 30 కోట్ల రూపాయ లతో ఖేలో ఇండియా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ప్రతిపాదనలు పంపినట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, బొల్లారం డిప్యూటీ కమిషనర్ కిషన్ లతో స్టేడియం ఏర్పాటుపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం డివిజన్ పరిధిలో స్టేడియం ఏర్పాటు కోసం గతంలోనే ఐదున్నర ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ స్థలంలోనే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఖేలో ఇండియా స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 9:30 కోట్ల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 14 కోట్ల రూపాయలతో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ముత్తంగి డివిజన్ పరిధి లోని పాటి శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకా నంద స్టేడియాన్ని అభివృద్ధి పరిచేందుకు 20 కోట్ల రూపాయలు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అతి త్వరలో నిధులు మంజూరు కాబోతు న్నాయని తెలిపారు. స్టేడియం పరిధిలో 10 కోట్ల రూపాయల తో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, మూడు కోట్ల 15 లక్షల రూపాయల తో స్విమ్మింగ్ పూల్, 6 కోట్ల 50 లక్షల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 35 లక్షల రూపాయల తో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా పటాన్ చెరు మైత్రి మైదానంలో ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ మంజూరు అయిందని తెలిపారు. 20 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు కబడ్డీ క్రీడలో శిక్షణ పొంద వచ్చును తెలిపారు. చిన్న కేంద్రం ఏర్పాటుకు ఏడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. రాబోయే జనవరి నెలలో అకాడమీ ప్రారం భించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవ ర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు తన సొంత నిధులతో క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహి స్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావే శంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావును ఓడిస్తా



- సిద్దిపేట బరిలో నేనే పోటీ చేస్తా
- గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులివ్వక..కాంగ్రెస్ ప్రభుత్వంపై భారం మోపింది
- కాంగ్రెస్ లో చేరిన నందగోకుల్, తిప్పనగుల్ల సర్పంచులు
- సర్పంచ్ ల సన్మాన సభలో మైనంపల్లి హనుమంతరావు

**నిజాంపేట, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి మాజీ మంత్రి హరీష్ రావును ఓడిస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పక్షాన సరైన అభ్యర్థి దొరక్కపోతే స్వయంగా తానే బరిలో ఉంటానని ప్రకటించారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుండి బారీగా బైక్ ర్యాలీ నిర్వహించి నిజాంపేట లోని ఓ పంక్షన్ హాలో నూతనంగా గెలుపొందిన, పార్టీలో చేరిన సర్పంచులు సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్నారు.ఇటీవల హరీష్ రావు వచ్చేసారి తానే సీఎం అన్నట్లు మాట్లాడటం మానుకోవాలన్నారు. తెలంగాణను రెండు సార్లు పాలించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక ఆ భారం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపారన్నారు. నిజాంపేట పేరుకే కొత్త మండలం. ఇక్కడ ఒక ప్రభుత్వ కార్యాలయానికి సొంత భవనం లేదు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి ఇదే తార్కానంగా చూపవచ్చు అన్నారు. కానీ తమ ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తామని ప్రకటించారు. మైనంపల్లి వెంట డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,టి. పి.సి.సి కార్యదర్శి సుప్రభాతారావు, అమరసేనారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజ కిషన్,భాను ప్రకాష్ రెడ్డి, మంగలి పల్లి మంజుల రమేష్, లింగం గౌడ్, చింతల స్వామి, పంజా మహేందర్, నసీరుద్దీన్, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, బాబులు ఉన్నారు.



# కేవల్ కిషన్ ఆశయాల కోసం ఉద్యమిద్దాం



■ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్

**చేగుంట డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** కేవల్ కిషన్ ఆశయాల కోసం ఉద్యమించాలని, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు, చేగుంట మండలం పొలంపల్లి గ్రామ శివారులో ఉన్న ఆయన సమాధి వద్ద 65 వ వర్ధంతి పురస్కరించుకొని అయన సమాధికి పూల మలవెసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ కేవల్ కిషన్ పేద ప్రజల హక్కుల కోసం, పోరాటం చేసారు అని. భూస్వాముల గుండెల్లో దడ పుట్టించి, రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు కామ్రేడ్ కేవలం కిషన్ ముదిరాజ్ అని అన్నారు, ఈకార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్యదర్శి,జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు, మండలం ఉన్న వివిధ గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ

**తూప్రాన్ డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం రోజు హరిహర పుత్రుడు అలంకార ప్రియుడు పదునెట్టంబడి అధిపతి అయినటువంటి శబరిమలై అయ్యప్ప స్వామి మండల పూజ ఘనంగా నిర్వహించారు ఉదయం గణపతి హోమం సుబ్రమణ్య స్వామి పూజ నవగ్రహాల పూజ హనుమాన్ దేవస్థానంలో పూజలు అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు గుడి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండల దీక్షలు పూనుకొని నియమ నిష్టలతో ఉదయం సాయంత్రం స్నానమాచరించి ఒక పూట భోజనం ఒక పూట అల్పాహారంతో కటిక నేలపైన నిద్రిస్తూ స్వామివారి శరణ గోచలు పాడుతూ అయ్యప్ప సన్నిధానంలో పడి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఉంటామని ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న మండల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని అదే విధంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించామని అ శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని అయ్యప్ప స్వామి సన్నిధానంలో మండల పూజా కార్యక్రమంలో భారీ సంఖ్యలో సాములు భక్తులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పడిపూజ అనంతరం అన్నవితరణ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు గుడి నిర్వాహకులు మహేష్ గురు స్వామి రూపేష్ గురుస్వామి శీను గురుస్వామి కృష్ణారెడ్డి గురుస్వామి రమేష్ రెడ్డి సత్యనారాయణ తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు అనిల్ శ్రీధర్ రెడి యోగేందర్ రెడ్డి మల్లారెడ్డి భాస్కర్ వీరేష్ శ్రీధర్ శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు..



# పేదల ఆరాధ్యదైవం కామ్రేడ్ కెవల్ కిషన్



- ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి
- నీలం మధు ముదిరాజ్
- ఘనంగా కెవల్ కిషన్ వర్ధంతి




**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో స్వర్గీయ కేవల్ కిషన్ ముదిరాజ్ స్మారకార్థం నిర్మించిన సమాధి వద్ద ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున నిర్వహించే జాతర ఎంతో ప్రసిద్ధి చెందిందని నీలం మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అన్నారు. మెదక్ ప్రాంతంలోని జమిందారుల ఆగడాల తో విసిగి వేసారిన పేదలను ఒక్కటి చేసి ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. దున్నే వాడికే భూమి అంటు భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచి పెట్టారని కొనియాడారు. అలాగే కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కుల సాధనకు కృషి చేశాడన్నారు. అలాంటి మహనీయున్ని ప్రజలు స్మరించుకుంటు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి చుట్టూ ఎడ్ల బండ్లను తిప్పుతూ జాతరను చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల కోసం జీవించి ప్రాణాలర్పించిన మహనీయుల ని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని కొలుస్తారనడానికి నిదర్శనమే కెవల్ కిషన్ పోరాటం అన్నారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మణి దీప్, దానంపల్లి సుజాత సత్యం, గీత నరేందర్, కృష్ణ, నాయకులు శ్రీనివాస్, మహేష్, గణేష్, ప్రవీణ్, రంజిత్, తధితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో బజరంగ్ దళ్ నిరసన ర్యాలీ




**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** విశ్వహిందూ పరిషత్ కేంద్రం ఆదేశాల మేరకు పటాన్ చెరు లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధు గుండా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ బంగ్లాదేశ్ జిహాదీల దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రముఖ్ సుభాష్ చందర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అక్కడి ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్కడి హిందువుల ప్రాణాలను కాపాడాలని, అలాగే తెలంగాణలో ఉంటున్న అక్రమ రోహింగ్యాలను గుర్తించి తరిమివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో విశ్వహిం దూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రవి, సంప ర్క ప్రముఖ్ శ్రీధర్, జిల్లా సహ కార్యదర్శి శ్రీనివాస్, బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా సహ సంయోజక్ నాయి కోటి మనోజ్, పటాన్ చెరు సహ సంయోజక్ సూరజ్ యాదవ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు నరేష్, సంగమేశ్, అక్షయ్, శ్రీనివాస్, హిందూ సంఘాల నాయకులు బెజుగం శ్రీనివాస్ స్వామి, సుధాకర్ స్వామి, జగన్, నాగరాజు, ఆదిత్య, శిరీష్, బైండ్లా కుమార్, శ్రీకాంత్, నవీన్ తదితర హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** పట్టణం లోని ఆమేధ ఆసుపత్రి సమీపంలో ఈ నెల 25 వ తేదీన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 25 గురువారం తెల్లవారు జామున 4.00 గంటల సమయంలో తరుణ్ అనే వ్యక్తి 100 కు కాల్ చేసి అమేధ హస్పిటల్ దగ్గర రోడ్డు ప్రక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి పడి పోయి ఉన్నాడు అని చెప్పగా గస్తీ పోలీసులు అక్కడికి వెళ్ళి చూడగా ఒక గుర్తు తెలియని వ్యక్తి (50) మద్యం మత్తులో పడి ఉన్నాడు. వెంటనే అతడిని ఒక ఆటో లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. అతడు చికిత్స పొందుతూ అదే రోజు ఉదయం 8 గంటల సమయంలో మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుని ఒంటి పై నల్ల కలర్ ప్యాంటు, తెల్ల బడిన వెంట్రుకలు, మోహం రంగు ఛామన ఛాయ, కొద్దిగా నల్లగా, ఎత్తు సుమారుగా 5.8 ఉంటారనీ పోలీసులు తెలిపారు. ఎవరికి అయినా అనుమానం ఉంటే స్థానిక పోలీసుల స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

# నేడు మనోహరాబాద్‌లో ఛాంపియన్ షిప్ పోటీలు

- రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభించనున్న మైనంపల్లి హనుమంతరావు



**మనోహరాబాద్, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** నేడు మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మన రాష్ట్రానికి గర్వకారణమైన 10వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బాలుర చాంపియన్‌షిప్ పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఈ పోటీలను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారని మహిపాల్ రెడ్డి తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన లక్ష్మి ప్రవీణ్ రెడ్డి



**చిలిపిచేడ్ డిసెంబర్ 26(సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలంలో బండపోతుగల్ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వీరన్న గారి లక్ష్మీ ప్రవీణ్ రెడ్డి, నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, గ్రామ సర్పంచ్ వీరన్న గారి లక్ష్మి ప్రవీణ్ రెడ్డి శాలువా కప్పి తస్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



చిలిపిచేడ్ మండలం రహీంగూడా తాండ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు జిల్లా అధ్యక్షుల వారిగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నేడు గురువారం భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాసాయిపేట మండలం అధ్యక్షులు నాగేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రామంతపూర్ తాండ గ్రామ పంచాయితీ సర్పంచ్ చందర్ నాయక్ గ్రామస్తులతో అదే విధంగా వార్డు మెంబర్లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

**చిలిపిచేడ్ డిసెంబర్ 26(సిరి న్యూస్):**







## టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# సమస్యల తిష్ట

- విద్యుత్ లేక రోగులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు
- ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ దృష్టికి
- సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్ డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి, ఐపీ, ఫార్మసీ ల్యాబ్, వైద్య సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అన్నారు. దవాఖానాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతుందని వ్యాధుల నియంత్రణ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా, కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల తీరు మాత్రం మారడం లేదు. మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఆసుపత్రి భవనం నిర్మించినా, అందుకు తగ్గట్టుగా వైద్య సిబ్బందిని, ఇతర సౌకర్యాలను కల్పించారు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

**మూడు నెలలు చీకట్లో ఆసుపత్రి :**

గత నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా ఉన్న పీహెచ్సీ చుట్టూ వరద నీరు నిలిచిపోయింది. ముఖ్యంగా, ఆ రోజు వర్షం కారణంగా ఆసుపత్రిలో మూడు నెలల విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయంపై ఆసుపత్రి అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకో లేదని సిబ్బంది తెలిపారు. విద్యుత్ లేక వ్యాక్సిన్లను ఫ్రిజ్లో నిల్వ ఉంచలేక ఆయా ఆసుపత్రు లకు తరలించాల్సి వచ్చింది.

**ఆసుపత్రి ఆవరణలో దోమల బెడద..**

**పాముల భయం :**

ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కూడా ఇబ్బం దులు సృష్టిస్తోందని సిబ్బంది తెలిపారు. ఆసుపత్రి గ్రామ శివారులో ఉండటం, రాత్రి వేళల్లో పాములు లోపలికి వస్తుండడం భయాందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా, ఆసుపత్రి చుట్టూ దోమలు, పాముల బెడద ఎక్కువైంది. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.టేక్మాల్ మండల పరిధిలో ఉన్న పల్లె దవఖానాలు పూర్తిగా మూసి ఉంటున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆసుపత్రులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో స్థానిక తాసిల్దార్ తులసిరామ్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు...



# మరో 9 గిన్నిస్ రికార్డులు లక్ష్యంగా ముందుకు



**పటాన్ చెరు, డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** మరో తొమ్మిది గిన్నిస్ వరల్డ్ రికార్డులతో చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో గీతం పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ ముందుకు సాగుతోంది. తన తల్లి కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి కళా ప్రదర్శనను హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ రికార్డు ప్రయత్నాలలో భాగంగా, ఓరిగామి కుక్కలు (3,500), టోపీలు (1,600), ఎలుగుబంట్లు (2,500), పైన్ ఆకులు (3,900), ఎక్స్ కవేటర్లు (3,500), డాల్ఫిన్లు (2,500), పేపర్ సర్ఫ్ డిజైన్లు (3,100), క్విల్డ్ ఏంజెల్స్ (3,500), క్విల్డ్ బొమ్మలు (2,700) అతి పెద్ద ప్రదర్శనను గీతంలో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నింటికీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపి, పరిశీలన తరువాత వారు అధికారక ఫలితాలను వెల్లడిస్తారు. శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇప్పటికే 21 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తో పేపర్ ఆర్ట్ ప్రపంచంలో ఒక ప్రసిద్ధ పేరు సాధించి, భారతదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె సాధించిన విజయాల లో వేలకొద్దీ చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఓరిగామి జంతువులు, వాహనాలు, పక్షులు, ఆకులు, అలంకాల రూపాల రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు ఉన్నాయి. ఇవి అసాధారణమైన ఖచ్చితత్వం, సృజనాత్మకత, అంకిత భావాన్ని ప్రతిబింబిస్తాయి. శివాలి గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించింది. ఇవి ఓరిగామి, క్విల్లింగ్ కళలో ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదలను ఎలుగెత్తి చాటుతున్నాయి. గీతం ఉన్నతాధికారులు- హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జున రెడ్డి, వివిధ విభాగాధిపతు లు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు శివాలి ఈ కొత్త ప్రపంచ మైలురాళ్లను సాధించాలని అభిలషిస్తున్నారు.











# ఆయుత చండీ యాగ యజ్ఞం కార్యక్రమం

**తూప్రాన్ డిసెంబర్ 26 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో 5వ రోజు వేద పండితుల చేత అయుత చండీ యాగ యజ్ఞ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు నాడు హర్యానా మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు భక్తులు పూజ యజ్ఞ కార్యక్రమాలు శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో అమ్మవారి సన్నిధానంలో మహిళలు భక్తులు ప్రతిరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి పూజ యజ్ఞ పూజలు కుంకుమార్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అదేవిధంగా సుమారు 40 జంటలు పైగా దైవభక్తితో భక్తులు ఆయుత చండీ యాగ యజ్ఞంలో పాల్గొని ఘనమైన అయుత చండీయాగ యజ్ఞం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శృంగేరి కంచి పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో ఈ అయుత చండీయాగ యజ్ఞ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కనుల పండుగ గా ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయని అశేష భక్త జనం ఈ కార్యక్రమంలో ఆయుత చండీ యాగ యజ్ఞం మహోత్సవంలో భాగంగా అమ్మవారి గుడి ప్రాంగణంలో దైవభక్తితో భక్తులు అందరూ అమ్మవారి భజన కీర్తనలు సంస్కృత కార్యక్రమాలు అదేవిధంగా ప్రత్యేక బృందాలతో ఆటపాటలతో అలరించి అమ్మ వారి కీర్తనలతో మారుమోగాయి ఆయుత చండి యాగం యజ్ఞంలో పాల్గొన్న మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి వి ఎస్ ప్రభాకర్ కు ఘనస్వాగతం పలికారు ఆలయంలో అమ్మవారిని దర్శించుకొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చండి యాగం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ మహిళ అమ్మ అక్క చెల్లి గా మహిళలు ఎక్కడ ఉంటే అక్కడ లక్ష్మీదేవి అష్ట ఆశీర్వాయలు అభివృద్ధి చెందుతుందన అన్నారు యాగం ధ్వారా ప్రకృతి సమృద్ధిగా ఉంటుందని మనం ప్రకృతి ని కాపాడు కోవాలని అన్నారు యాగంతో ప్రకృతి లో మార్పు వచ్చి వర్షాలు కురుస్థాయి చెరువులు కుంటలు ప్రాజెక్టులు నిండుతాయని వాటితో రైతులు పంటలు సమీవృధిగా పండుతాయని మానవాళికి పశువుల కు తాగునీరు సాగునీరు పుష్కలంగా ఉంటాయని అన్నార మహా చండి యాగం పూర్ణాహుతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు గుడి బడి ఆసుపత్రికి స్థలం దానం ఇవ్వడంతో పాటు సహాయ సహకారాలు అందిచాలని దత్తాత్రేయ కోరారు.. ఆయుత చండీయాగ యజ్ఞం

- **పాల్గొన్న బీజేపీ నాయకులు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మించడం దైవానుగ్రహం అమ్మవారి ఆశిర్వచనమని హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో నిర్మించబడ్డ శ్రీ లలితా పరమేశ్వరి దేవస్థాన ఆలయంలో చండీ యాగ యజ్ఞం కార్యక్రమము నిర్వహించడం ఈ యొక్క వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారని ఈ పుణ్యభూమి గొప్పతనం గ్రామస్తులు అదృష్టంగా ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని అమ్మవారి సన్నిధానంలో జరుగుతున్నటువంటి యజ్ఞ కార్యక్రమాలు దైవ నిర్ణయం అని అందరినీ అష్టఐశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండేలా అమ్మవారి ఆశీస్సులు ప్రజల పట్ల ఉండాలని అమ్మవారి దీవెనలు ప్రజలందరికీ అందించాలని ప్రజలకు ఆయుష్ ఆరోగ్యాలు చేకూరేలా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి గణపతి దత్తాత్రేయ దేవస్థానంలో పూజలు చేసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నానని బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ తెలిపారు గుడి నిర్వాహకులు వేద పండితులు శాలువాతో ఆయనను సన్మానించారు ఆయనతో పాటు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ జిల్లా మండలాల నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.. వేద పండితులు మాట్లాడుతూ... ఐదు రోజు సాయంత్రం పూజా కార్యక్రమాలు ముగుస్తున్నందున నిర్వహిస్తున్నటువంటి చండీయాగ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథ మహారదులులైన వేద పండితులకు పీఠాధిపతులకు రాజకీయ నాయకులకు ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారు ఆశీర్వదించారు అదేవిధంగా వెంకటాపూర్ గ్రామం వెంకటాపట్నంగా పిలువబడుతున్న ఈ గ్రామంలో ఇంత పెద్ద చండి యాగ యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం ఈ గ్రామస్తుల పూర్వజన్మ సుకృతమని గ్రామంలో నివసిస్తున్న పుట్టిన ప్రతి ఒక్కరి అదృష్టమని ఇంత పెద్ద ఆయుత చండీ యాగ యజ్ఞం ఎక్కడ కూడా ఎవరు నిర్వహించలేరు గతంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహించారు తరువాత ఇప్పుడు ఇక్కడ ఈ వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించామని ఇంతటి మహత్కార్య యజ్ఞం యాగ మహోత్సవ కార్యక్రమంలో భక్తజనం సుఖశాంతులతో ఆయుషు ఆరోగ్యాలతో ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా వెంకటాపూర్ వెంకట పట్నం గ్రామస్తులు సహాయం సకరించిన విధానం ఎంతో ఆనందదాయకమని వారు చేసిన సహకారాలతో దాతల సహకారంతో ఆయుత చండీయాగ యజ్ఞం కార్యక్రమం నిర్వహించడం అదే విధంగా రోజు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం ఈ గ్రామస్తులు అందించిన సహాయ సహకారాలు అమ్మవారి దీవెనలు వారికి ఎల్లవేళల ఉంటాయని వారిని చల్లగా చూస్తుందని ఆశీర్వదించారు ముఖ్యంగా గుడి నిర్మాణం కార్యక్రమం 2003 వ సంవత్సరంలో ప్రారంభించామని గుడికి సంబంధించిన స్థలాన్ని దాతల సహకారంతో గ్రామస్తుల సహకారంతో తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం వారి వివిధ దాతల విరాళాలతో గుడి ళస్థలాన్ని వెంకటాపూర్ గ్రామస్థుడు సుధాకర్ రెడ్డి నుండి కొనుగోలు చేయడం జరిగిందని అతనికి ఒకేసారి డబ్బులు ఇవ్వలేకపోయినా అతను అమ్మవారి గుడి కోసం సహకరించాడని అదేవిధంగా దాతలు గ్రామస్తుల సహకారంతో గుడి నిర్మాణం జరిగింది ఈ ఐదు రోజుల ళకార్యక్రమంలో కూడా దాతల వెంకట పట్నం గ్రామస్తుల సహాయ సహకారంతో నిర్వహించడం జరిగింది అని ఈ ఐదు రోజుల పూజా కార్యక్రమాలకు సహకరించిన తూప్రాన్ మున్సిపల్త అధికారులు పోలీసు అధికారులకు ప్రతి ఒక్కరికి భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని గుడి నిర్వాహకులు రవి పంతులు తెలుపుతూ ఆశీర్వదించారు..

## హర్యానా మాజీ గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తూప్రాన్ డిసెంబర్ 26 (సిరిన్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలిత పరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం రోజు నాడు ఆయుత చండీయాగ యజ్ఞ పూజ కార్యక్రమాలలో పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు తూప్రాన్ మండలం ఇమామ్ పూర్ మాజీ ఉపసర్పంచ్ పొరముల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మనోహరాబాద్ మండలం మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ అమ్మవారి ఆయుత చండీ యాగ కార్యక్రమాలకు వచ్చేసినటువంటి హర్యానా మాజీ గవర్నర్ బిజెపి సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయ భక్తులను ప్రజలను ఉద్దేశించి మాట్లాడినందుకు ఆయుత చండీయాగ యజ్ఞ పూజా కార్యక్రమం ఈరోజు సాయంత్ర సమయంలో పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన శుభ సందర్భంగా గుడి వేద పండితులు నిర్వాహకుడు రవి పంతులు వెంకటాపూర్ గ్రామ ప్రజలు భక్తులు విచ్చేసినటువంటి అశేష భక్తజనం కృతజ్ఞతలు తెలిపారు..



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# పిల్లలు లేని దంపతులు చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

- సామాజిక కార్యకర్త మెట్టుశ్రీధర్



**పటాన్ చెరు, డిసెంబర్,26, (సిరి న్యూస్) :** పిల్లలు లేని దంపతులు చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ ఒక ప్రకటనలో వివరించారు. గుజరాత్ కు చెందిన ముఠా పిల్లలను విక్రయిస్తున్న సంధర్భంలో తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని మెట్టుశ్రీధర్ ఈ సంధర్భంగా గుర్తు చేశారు. భారత దేశంలో పిల్లల దత్తత ప్రక్రియకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిబంధనలను అమలు చేస్తోందని, సంతానం లేని తల్లిదండ్రులు కేవలం చట్టప్రకారం మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలని సామాజిక కార్యకర్త మెట్టు శ్రీధర్ కోరారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత కోసం కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (సి ఏ ఆర్ ఏ) నిర్దేశించిన నూతన నిబంధనల గురించి ఆయన వివరించారు. భారత దేశంలో జువైనల్ జస్టిస్ యాక్ట్ 2022 మరియు హిందూ దత్తతనిర్వహణ చట్టం 1956 ప్రకారం దత్తత ప్రక్రియ కొనసాగుతుంది. దత్తత తీసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలి. దత్తత తీసుకునే దంపతులకు కనీసం రెండేళ్ల స్థిరమైన వివాహ బంధం ఉండాలని, అలాగే బిడ్డకు మరియు తల్లి దండ్రులకు మధ్య కనీసం ఇరవై ఐదు ఏళ్ల వయస్సు తేడా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఒంటరి మహిళలు ఎవరినైనా దత్తత తీసుకోవచ్చని, అయితే ఒంటరి పురుషులు మాత్రం ఆడపిల్లలను దత్తత తీసుకోవడానికి చట్టం అనుమతించదని వివరించారు. ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు కేవలం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను మాత్రమే దత్తత తీసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్ నమోదు తర్వాత సామాజిక కార్యకర్తల గృహ తనిఖీ నివేదిక ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో బిడ్డను కేటాయించడం జరుగుతుంది. జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా రెండు నెలల కాల పరిమితిలో దత్తత ఉత్తర్వులు జారీ చేయబడతాయి. ప్రభుత్వం నిర్ణయించిన యాభై ఐదు వేల రూపాయల లోపు రుసుముతోనే ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని శ్రీధర్ హెచ్చరించారు. ఆసుపత్రుల నుండి నేరుగా లేదా చట్ట విరుద్ధంగా పిల్లలను తీసుకోవడం నేరమని, అటువంటి చర్యలు జైలు శిక్షకు దారితీస్తాయని ఆయన తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు మరియు చట్టపరమైన భద్రత కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మంజీర నదిలో నీట మునిగి పశువుల కాపరి మృతి

- డెడ్ బాడీ కోసం ఆరు గంటలు చెమటోడ్చిన రెస్క్యూ టీం
- ఆధునిక టెక్నాలజీని ఉపయోగించినా లభించని మృతదేహం
- చేపల వలతో వెలికితీసిన జాలరులు



**హత్నూర (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో గల మంజీర నదిలో నీట మునిగి పశువుల కాపరి మృత్యువాత పడిన విషాదకర ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. గేదెలను మేపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడు.స్థానిక ఎస్ఐ శ్రీధర్ రెడ్డి పోలీసుల బృందం శుక్రవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు.నీట మునిగి గల్లంతైన మృతదేహాన్ని వెలికి తీసేందుకు టిఎస్ఎఫ్ డి, ఎస్డీఆర్ఎఫ్ రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపట్టింది. సుమారు ఆరు గంటల పాటు చెమటోడ్చి వెతికినా డెడ్ బాడీ జాడకనిపించలేదు. ఆదునిక టెక్నాలజీని సైతం ఉపయోగించి గల్లంతైన ప్రదేశాన్ని ట్రేజ్ చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.అయినప్పటికీ మృతదేహం ఆనవాలు లభించక చేతులెత్తేశారు.ఈక్రమంలో జాలరులు అంతిమ ప్రయత్నంగా చేపలు పట్టే వల సహాయంతో గాలించి డెడ్ బాడీని వెలికితీశారు. మృతుడి కుటుంబీకులు బోరున విలపించారు. మంజీర నది పరివాహక ప్రాంతం రోదనలతో విలపించింది.మృతునికి భార్య,కుమారుడు ఉన్నారు.మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి భార్య మీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

## మరణం విడదీయలేని స్నేహం



**గుమ్మడిదల రూరల్ , డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** అనారోగ్యంతో అకాల మరణం చెందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి స్నేహం అనే మాటకు సజీవ నిర్వచనాన్ని అందించారు బాల్యమిత్రులు గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బైండ్ల రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 1998-99 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మిత్రులు స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ కష్టకాలంలో స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి సహకారం వల్ల బాధలో ఉన్న కుటుంబానికి మానసిక ధైర్యంతో పాటు భవిష్యత్తు అవసరాలకు కొంత తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. ఈ మేరకు మిత్రులు కలిసి 1 32 100 రూపాయల నగదును సేకరించి మృతుడు బైండ్ల రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు బాల్యమిత్రులు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు వారి సేవాభావం మానవీయత స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి

# కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



**సదాశివపేట. డిసెంబర్ 26 (సిరీ న్యూస్) :** సదాశివపేటలోని 11వ వార్డులోని ప్రభు మందిరం పక్కన కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం జరుపబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం కళాశాల ఊరేగింపు అమ్మవారికి అభిషేకం మరియు అలంకరణ హారతి కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు మాజీ కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమము ఉంటుందన్నారు. సకాలంలో భక్తులందరూ విచ్చేసి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

# జోగిపేట ఎస్సై పాండుకి శాలువాతో సన్మానం

- సాయిబాన్ పేట గ్రామ సర్పంచ్ వాసరి మల్లేశం



**అందోల్, డిసెంబర్ 26 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ సాయిబాన్ పేట గ్రామ నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జోగిపేట స్థానిక ఎస్సై పాండుకి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, స్వీట్ తినిపించిన సాయిబాన్ పేట గ్రామ సర్పంచ్ వాసరి మల్లేశం. ఈ సందర్భంగా ఎస్సై పాండు మాట్లాడుతూ నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టినందుకు సర్పంచ్ మల్లేశంకి స్వీట్ తినిపించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఐ పాండు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మల పోచయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ





**సదాశివపేట. డిసెంబర్ 26 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేశవ్ గురు స్వామి సమక్షంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముత్తంగి నర్సింగ్ రావు భజన మండలి భక్తి పాటలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో మునిగిపోయింది. ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్, మాజీ జడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి ,మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అపర్ణ శివరాజ్ పాటిల్, పట్నం విజయలక్ష్మి సుభాష్, మాజీ వైస్ చైర్మన్, గురు స్వామి చింత గోపాల్, మాజీ కౌన్సిలర్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.